## ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి

# ప్రజావాణి కార్యక్రమం.

ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్న అదనపు ఎస్పీ.

ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాత విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందించాలని అధికారులకు సూచనలు.

జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి.

అదనపు జిల్లా చైతన్య రెడ్డి, ఐపీఎస్.







మంగళవారం 14 జూలై 2026
పేజీలు : 8




# కాంగ్రెస్ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయి

## ప్రభుత్వ వైఫల్యాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

## మాజీ మంత్రి హరీష్ రావు

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 13:**

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని, ప్రభుత్వ వైఫల్యాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. సోమవారం నారాయణఖేడ్ పట్టణంలోని కింగ్స్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్ పై అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో నేరాల నియంత్రణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా - మిగతా3లో

## ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు

# ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక అమలు

**మూడు దశల్లో కంటింజెన్సీ ప్లాన్ అమలు**

**రైతులకు ముందస్తు అవగాహన, ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి**

**పటాన్‌చెరులోని ఇక్రిశాట్‌లో రాష్ట్రస్థాయి సమీక్ష నిర్వహించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి జూలై 13:--**

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను ముందుగానే అంచనా వేసి, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా శాస్త్రీయ ప్రణాళికతో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం పటాన్‌చెరులోని ఇక్రిశాట్ లో రాష్ట్రస్థాయి వ్యవసాయ, ఉద్యాన, - మిగతా3లో

# ప్రజావాణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

**ప్రతి వినతిపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సత్వర చర్యలు తీసుకోవాలి  జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**ప్రజావాణిలో మొత్తం 50 వినతులు స్వీకరణ**



**సంగారెడ్డి ప్రజా జ్యోతి జూలై 13:--**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, అర్హత మేరకు వేగవంతంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా - మిగతా3లో

## గ్రామ పంచాయతీ కల్హేర్‌లో ప్రత్యేక (సర్ )క్యాంపు నిర్వహణ. పంచాయతీ సెక్రటరీ కృష్ణ చారి



**కల్హే ర్. 13.జూలై. ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లా లోని కల్హే ర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సర్ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయడానికి గ్రామ పంచాయతీ కల్హే ర్ లో ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎల్ఓలు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, ఓటరు జాబితాలో పేర్లు నమోదు, మార్పులు, సవరణలు,. సంబంధించిన సేవలు అందించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కోడి గంగారాం, సర్పంచ్ పి. మహేష్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ఎవరి పేరు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు.. డి స్వప్న. ఎస్ సునీత,.నాగలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి కృష్ణ చారి , స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్సీ జాతీయ కమిషన్‌కు బేడ(బుడ్గ) జంగమ సమస్యపై వినతి




**జహీరాబాద్ జులై 13( ప్రజా జ్యోతి న్యూస్ )** సికింద్రాబాద్‌లోని కవాడిగూడలో జాతీయ ఎస్సీ కమిషన్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మఠపతి నాగయ్యస్వామి జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వర్, కార్యదర్శి గుడై శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. బేడ (బుడ్గ) జంగమ కులానికి చెందిన వారు కాని కొందరు అక్రమంగా కుల ధ్రువపత్రాలు పొందుతూ ప్రభుత్వం, నిజమైన బేడ (బుడ్గ)జంగమలను మోసం చేస్తున్నారని ఆయన వినతిలో పేర్కొన్నారు. ఆంత్రోపాలజీ నిబంధనలను పాటించకుండా అక్రమ ధ్రువ పత్రాల జారీకి సహకరిస్తూ అధికార దుర్విని యోగానికి పాల్పడుతున్న అధికారుల పై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే నిజమైన బేడ (బుడ్గ) జంగమ కులానికి న్యాయం జరిగేలా తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వారు సానుకూలంగా స్పందించారు.

## ఓటు కోల్పోకుండా జాగ్రత్త పడాలి

**జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి**



**జహీరాబాద్, జూలై 13( ప్రజా జ్యోతి న్యూస్ )** జహీరాబాద్ మండలంలోని దిడ్గి సత్వర్ తుమ్ముంట గ్రామలలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ళ నర్సింహా రెడ్డి పాల్గొని మాట్లాడారు. బూత్ స్థాయి ఏజెంట్లు బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో అత్యంత అప్రమత్తంగా ఉంటూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శ కంగా చేపట్టాలని ఆయన సూచించారు. ప్రతీ ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమో దయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, 2002 ఓటర్ల డేటా మ్యాపింగ్ మరియు సవరణలో కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శ కాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన వివరించారు. దిడ్గి గ్రామంలో 4 హెల్ప్ లైన్ డిస్కులు, తుంకుంట గ్రామంలో మూడు 3 హెల్ప్ లైన్ డిస్కులు, సత్వార్ గ్రామంలో 6 హెల్ప్ లైన్ డిస్కులు, ఏర్పాటుచేసిన గ్రామ అధ్యక్షులను జిపిఓ లను పంచాయతీ సెక్రెటరీ లను సర్పంచులను అభినందించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహా రెడ్డి కార్యక్రమంలో మాజీ వైస్ యం.పి.పి రాములు, కోత్తూర్ గ్రామ మాజీ సర్పంచ్ జగన్మోహన్, దిడిగి సర్పంచ్ సోమప్ప,సొసైటీ వైస్ చైర్మన్ ఇమామ్ పటేల్, సీనియర్ నాయకులు నర్సింహులు సత్వార్ సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, తుంకుంట గ్రామ అధ్యక్షుడు సుధాకర్ మరియు బీఎల్వోలు, బీఎల్ఏలతో పాటు పలువురు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరుద్ర వేళ దత్తగిరిలో విశేష పూజలు

**జ్యోతిర్లింగాలకు మహాన్యాస రుద్రాభిషేకం**

**శివనామ స్మరణతో మనశ్శాంతి: పీఠాధిపతి**





**జహీరాబాద్, జూలై 13( ప్రజా జ్యోతి న్యూస్ )** జిల్లాలో ఆధ్యాత్మిక క్షేత్రంగా బాసిల్లు తున్న బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో సోమవారం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించు కుని ప్రత్యేక పూజ నిర్వహించారు. గోపూజ, గణపతి పూజ, జ్యోతిర్లింగాలకు మహాన్యాస రుద్రాభిషేకం, మహా మంగళ హారతి నిర్వ హించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలు, అర్చన ల్లో పాల్గొని శివుని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య వైరాగ్య శిఖామణి అవధూత గిరి, తెలుగు రాష్ట్రాల మహా మండలేశ్వర డాక్టర్ సిద్ధేశ్వరా నందగిరి మహారాజ్ మాట్లాడుతూ ...ఆరుద్ర నక్షత్రం పరమశివునికి అత్యంత ప్రీతికరమైనదని తెలిపారు. ఈ రోజున భక్తిశ్రద్ధలతో రుద్రాభి షేకం నిర్వహించి, "ఓం నమః శివాయ" మంత్రాన్ని జపిస్తే మనశ్శాంతితో పాటు దైవాను గ్రహం లభిస్తుందన్నారు. శివనామ స్మరణతో ధర్మమార్గంలో నడుస్తూ సనాతన ధర్మ విలువలను ఆచరించాలని భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఆనందగిరి, నందిని శ్రీ, ఆధ్యాత్మిక ప్రవచనకర్త రాచయ్య స్వామి, అర్చకులు శ్రీపాద్ స్వామి, నాగేంద్ర స్వామి, వైదిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## శివ్వంపేటలో నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

**విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ**




**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 13:** శివ్వంపేట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక జడ్పీ హైస్కూల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి వెంకట లక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా 1 నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ నులి పురుగుల నిర్మూలన కోసం ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. అదేవిధంగా చేతులు శుభ్రంగా కడుక్కోవడం,సీజనల్ వ్యాధులు మరియు వాటి నివారణ చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి విద్యార్థికి ఆల్బెండజోల్ మాత్ర వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలచంద్రం,స్థానిక వైద్యాధికారి డా.సాయి సౌమ్య,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**జనాభా దినోత్సవంపై అవగాహన**

అదే రోజు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి డా.సాయి సౌమ్య జనాభా పెరు గుదల వల్ల కలిగే అనర్థాలు,నష్టాల గురించి విద్యార్థులకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శైలజ, వైద్య సిబ్బంది,జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపు

**రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్లూరి హన్మంత్ రావుకు ఘన సన్మానం**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 13;** మున్నూరు కాపు సామాజిక వర్గం ఐక్యంగా,సంఘటితంగా, సమైక్యంగా ముందుకు సాగాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమ రావు పటేల్ పిలుపునిచ్చారు. ఇటీవల వేములవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి హాజరుకాలేకపోయిన రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరి హన్మంత్ రావు పటేల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి,ఆయన నివాసంలో రాష్ట్ర అధ్యక్షులు సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,మున్నూరు కాపుల సమస్యలపై ఐక్యంగా పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఆకుల సత్యనారాయణ పటేల్,మున్నూరు కాపు మహిళా పరస్పర సహకార సంఘం వైస్ చైర్‌పర్సన్,మాజీ సర్పంచ్ కల్లూరి కీర్తన వారితోపాటు ఈ కార్యక్రమంలో ఉన్నారు,

# నులిపురుగుల నివారణతోనే బాలికల ఆరోగ్య రక్షణ





**డీ-వార్మింగ్ డే సందర్భంగా జోగిపేట బాలికల ఉన్నత పాఠశాలలో ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ**

**అందోలు, (ప్రజాజ్యోతి):** పిల్లల్లో నులిపురుగుల సమస్యను నివారించి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన జాతీయ డీ-వార్మింగ్ డే కార్యక్రమాన్ని జోగిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో 9వ తరగతి విద్యార్థినులకు ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది విద్యార్థినులకు నులిపురుగుల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యల గురించి అవగాహన కల్పించారు. ఆహారం తీసుకునే ముందు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవడం, గోర్లు శుభ్రంగా ఉంచుకోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, మరుగుదొడ్ల వినియోగం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి అలవాట్లు పాటిస్తే నులిపురుగుల బారిన పడకుండా ఉండవచ్చని వివరించారు.ల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అందోల్--జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) మాట్లాడుతూ, బాలికల ఆరోగ్యం కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధికి కూడా కీలకమని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు హేమలత, డాక్టర్ శంకర్ నాయక్ విద్యార్థినులకు ఆరోగ్య సూచనలు అందించారు. ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సిస్టర్స్ సుజాత, ఆశా వర్కర్ శాంత, సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు కలిసి విద్యార్థినులకు మాత్రలు అందజేసి వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ హైస్కూల్ ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యానికి నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరి

**కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం.అశోక్**

**కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ ఎండీ.జాకిర్ హుస్సేన్**



**జహీరాబాద్, జూలై 13( ప్రజా జ్యోతి న్యూస్ )** కోహిర్, పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి విద్యార్థికి నులిపురుగుల నివారణ మాత్రలు తప్పని సరిగా వేయించాలని కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం.అశోక్ అన్నారు. స్థానిక పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు నులి పురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదగడానికి నులిపురుగుల నివారణ ఎంతో అవసరమని, ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల విధ్యాధికారి ఎండీ. జాకీర్ హుస్సేన్, మాట్లాడు తూ, మండలంలోని ఆల్బెండ జోల్ మాత్రలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధి కారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి నట్లు చెప్పారు.

# కాంగ్రెస్ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయి

-మొదటిపేజీ తరువాయి

ఉన్నాయని ఆరోపిస్తూ, చట్టం ముందు అందరూ సమానమేనని, అవసరమైతే ముఖ్యమంత్రిపైనా కేసు నమోదు చేయాలని అన్నారు. పోలీసులు రాజకీయ కక్ష సాధింపులకు మాత్రమే ఉపయోగపడుతున్నారని, ప్రజల భద్రత విషయంలో మాత్రం విఫలమవుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై వేగంగా చర్యలు తీసుకునే పోలీసులు, తీవ్రమైన నేరాల్లో మాత్రం అదే చురుకుదనం చూపడం లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హింసను ప్రేరేపించే విధంగా మాట్లాడుతున్న పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.

వ్యవసాయ రంగంపై కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. కరువు పరిస్థితుల్లో రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, సింగూరు ప్రాజెక్టు మరమ్మతుల పేరుతో నీటిని వృథా చేశారని విమర్శించారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, ధాన్యం కొనుగోలు, బోనస్, రుణమాఫీ, రైతుబంధు, రైతుబీమా వంటి అంశాల్లో రైతులను మోసం చేసిందని ఆరోపించారు. విద్యా రంగంలో కూడా ప్రభుత్వం విఫలమైందని, పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడిచినా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందలేదని అన్నారు. ప్రభుత్వ, గురుకుల పాఠశాలల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలిచిపోయిందని ఆరోపించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపిణీ, కేసీఆర్ కిట్, రైతుబీమా,బిసి బందు, దళిత బందు వంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని విమర్శించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించిన పరిస్థితి ఇప్పుడు లేకుండా పోయిందని, నారాయణఖేడ్‌లో మూడు రోజులకు ఒకసారి మాత్రమే తాగునీరు వస్తోందని అన్నారు.

నారాయణఖేడ్, ఆందోల్ ప్రాంతాల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన సంగమేశ్వర--బసవేశ్వర ప్రాజెక్టు పనులను ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ త్వరలో నారాయణఖేడ్‌లోని బసవేశ్వర విగ్రహం నుంచి సంగమేశ్వర ప్రాజెక్టు వరకు భారీ పాదయాత్ర నిర్వహిస్తామని ప్రకటించారు.



వచ్చే శాసనసభ ఎన్నికల్లో మెదక్ జిల్లాలోని అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్‌కు కేవలం 9 స్థానాలకే పరిమితం చేసి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ..ఎస్ఐఆర్ ప్రక్రియతో పాటు డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి గ్రామం, ప్రతి బూత్, ప్రతి ఇంటికి విస్తరించేలా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా సభ్యత్వ నమోదు చేపట్టి పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజల మధ్య నిరంతరం ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం పోరాడటమే బీఆర్ఎస్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలు ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. రైతులు, నిరుద్యోగ యువత, మహిళలు, వృద్ధులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్ రావ్, మెదక్ మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్ రెడ్డి,మాజీ జడ్పీ ఛైర్పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి,నాయకులు శివకుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్,పట్నం మాణిక్యం, శ్రేయా రెడ్డి, గీతారెడ్డి,మోహిద్ ఖాన్, బాల్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్,పార్టీ ఖేడ్ మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నగేష్,జంగం శ్రీనివాస్,సత్యనారాయణ, సుభాష్,రాంసింగ్, నజీబ్, రవీందర్ నాయక్, సంజీవన్ రావ్, ముజమ్మిల్, నర్సిములు, లక్ష్మణ్, సామెల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు
# ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక అమలు

-మొదటిపేజీ తరువాయి

పశుసంవర్ధక, నీటిపారుదల, భూగర్భ జలాలు, విద్యుత్, వాతావరణ తదితర అనుబంధ శాఖల ఉన్నతాధికారులతో "రాష్ట్రంలో ఎల్‌నినో నేపథ్యంలో కంటింజెన్సీ ప్లానింగ్" పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో రాష్ట్రంలోని ప్రస్తుత వర్షపాత పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, వర్షాలు ఆలస్యం అయ్యే అవకాశాలు, అధిక ఉష్ణోగ్రతల ప్రభావం, భూగర్భ జలాల లభ్యత, ఖరీఫ్ పంటలపై ప్రభావం, రైతులకు అందించాల్సిన సాంకేతిక సూచనలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణ చర్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జూలై 15, జూలై 30, ఆగస్టు 15 తేదీలను ప్రామాణికంగా తీసుకుని మూడు దశల్లో కంటింజెన్సీ ప్రణాళికను అమలు చేయాలని సూచించారు. వర్షపాత పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తూ ప్రతి జిల్లాకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ముందస్తుగా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని, వాతావరణ మార్పులు వ్యవసాయ రంగానికి సవాలుగా మారిన నేపథ్యంలో శాస్త్రీయ వ్యవసాయ విధానాలను అనుసరించాలని తెలిపారు. వర్షాలు ఆలస్యమైనా లేదా తక్కువగా కురిసినా రైతులు ఇబ్బందులు పడకుండా వరికి బదులుగా పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు, వేరుశనగ, పెసలు, మినుములు, కందులు, సజ్జలు, జొన్నలు వంటి తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. అలాగే తక్కువ కాల వ్యవధిలో దిగుబడి ఇచ్చే స్వల్పకాలిక విత్తనాలను అందుబాటులో ఉంచి రైతులకు అవసరమైన విత్తనాల సరఫరాలో ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో వర్షపాతం, నీటి లభ్యత ఆధారంగా ఏ పంటలు సాగు చేయాలో రైతులకు స్పష్టమైన సూచనలు అందించాలని, వాతావరణ శాఖ, నీటిపారుదల శాఖ, భూగర్భ జలాల శాఖల నుంచి రోజువారీ సమాచారం సేకరించి రైతులకు చేరవేయాలని మంత్రి తెలిపారు. వాతావరణ సమాచారం, వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల స్థితి వంటి అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహించి రైతులు ముందస్తు నిర్ణయాలు తీసుకునేలా చూడాలని సూచించారు. వ్యవసాయ శాఖ



రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్న కంటింజెన్సీ ప్లాన్‌ను వెంటనే విడుదల చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఇక్రిశాట్, భారత వాతావరణ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఉద్యాన విశ్వవిద్యాలయం, ఐసీఏఆర్, ఐఐఓఆర్, ఐఐఎంఆర్ తదితర సంస్థల శాస్త్రవేత్తలు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం అంచనాలు, పంటలపై ప్రభావం, తేమ సంరక్షణ, సూక్ష్మ నీటిపారుదల, పంటల వైవిధ్యీకరణ, వాతావరణ ఆధారిత వ్యవసాయం పై వివరించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సహకారంతో ప్రతి జిల్లాకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ & సహకార శాఖ ప్రభుత్వ కార్యదర్శి కే.సురేంద్రమోహన్, ఉద్యాన & సెరికల్చర్ శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, స్పెషల్ కమిషనర్ & రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ రాహుల్ రాజ్, వ్యవసాయ & పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ బి. గోపి, టీజీఎస్‌డబ్ల్యూసీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. లక్ష్మి, టీజీఎస్పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్, హాకా మేనేజింగ్ డైరెక్టర్ కె. చంద్రశేఖర్, భారత వాతావరణ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం, ఉద్యాన విశ్వవిద్యాలయం, ఐసీఏఆర్, ఐఐఓఆర్, ఐఐఎంఆర్, ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు, అలాగే వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, భూగర్భ జలాలు, నీటిపారుదల, విద్యుత్ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల సత్వర
# పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం.

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** జిల్లా ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికై ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఈ రోజు అదనపు జిల్లా చైతన్య రెడ్డి, ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను ఓపికగా విని, సంబంధిత ఎస్.హెచ్.ఓ లతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, మీ సమస్యలకు స్థానిక పోలీస్ స్టేషన్‌లలో పరిష్కారం దొరకనప్పుడు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి సేవలు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదులపై జిల్లా పోలీసు కార్యాలయం నుండి ప్రత్యేక




పర్యవేక్షణ కొనసాగుతుందని, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అదనపు ఎస్పీ తెలిపారు. ప్రజలకు త్వరితగతిన, పారదర్శకంగా న్యాయం అందించడమే సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ లక్ష్యమని అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

-మొదటిపేజీ తరువాయి

కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండులతో కలిసి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కార్యక్రమానికి హాజరైన అర్జీదారుల సమస్యలను ఓర్పుగా ఆలకించిన కలెక్టర్, ప్రతి దరఖాస్తును పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా ప్రతి ఫిర్యాదుకు సత్వర పరిష్కారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో జిల్లా వ్యాప్తంగా మొత్తం 50 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో సంగారెడ్డి డివిజన్‌కు 16, నారాయణఖేడ్ డివిజన్‌కు 4, జహీరాబాద్ డివిజన్‌కు 6, కలెక్టరేట్‌కు 24 దరఖాస్తులు అందగా, అందోల్ డివిజన్‌కు ఎలాంటి వినతులు అందలేదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంగారెడ్డి ఆర్డీవో, సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## జర్నలిస్టు సంఘం నేత యాదగిరి ని సన్మానించిన హరీష్ రావు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్! అభినందించిన పలువురు నేతలు



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:**

తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు టియుడబ్ల్యూజే ఐజేయు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన బందారు యాదగిరి బి ఆర్ ఎస్ శాసనసభాపక్ష ఉప నేత హరీష్ రావు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సోమవారం సాయంత్రం శాలువాతో సత్కరించారు. సంగారెడ్డి లోని చింత ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం హరీష్ రావు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే ఐజేయు నూతన కార్యవర్గ ఎన్నిక గురించి జిల్లా మహాసభ గురించి న సమాచారం కొందరు నాయకులు హరీష్ రావుకు తెలిపారు. దీంతో వెంటనే అక్కడనే ఉన్న జిల్లా అధ్యక్షుడు బందారు యాదగిరి కి హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి అభినందించారు. రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు భుజం తట్టారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కూడా శాలువాకప్పి బందారు యాదగిరిని సన్మానించారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ శివకుమార్, టీఎన్జీవో రాష్ట్ర మాజీ నేత రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ నేతలు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్రెడ్డి, చింత సాయినాథ్, గోవర్ధన్ నాయక్ , జీవి శ్రీనివాస్ షేక్ సాబెర్ ,శ్రీధర్ రెడ్డి, మల్ల గౌడ్, తదితరులు టి యు డబ్ల్యూ జే ఐ జేయు అధ్యక్షుడు బందారు యాదగిరికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# ఆరోగ్యకరమైన మరియు పురుగుల రహిత తరం వైపు మరో ముందడుగు

## నేషనల్ డివార్మింగ్ డే విజయవంతం : డాక్టర్ జెబా షాహెమీన్




**కల్హే ర్ , జూలై 13 (ప్రజా జ్యోతి):** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డివార్మింగ్ డే) సందర్భంగా కల్హే ర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, కౌమారదశలో ఉన్న వారికి అల్బెండజోల్ మాత్రలను పంపిణీ భాగంగా సర్పంచ్.కోడి గంగారాం.ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు. ఆరోగ్య సిబ్బంది. ఆశా వర్కర్లు. వార్డ్ సభ్యులు స్థానికయు యువత అల్బెండేడ్ జోల్ మాత్రల పంపిణీ చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మదర్సాలతో పాటు పాఠశాలకు వెళ్లని అర్హులైన పిల్లలకు కూడా ఈ మాత్రలను అందజేశారు.

ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ జెబా షాహెమీన్ మాట్లాడుతూ, అల్బెండజోల్ మాత్రలు పేగులలోని నులిపురుగులను సమర్థవంతంగా తొలగించి పిల్లలను ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నులిపురుగుల నివారణ వల్ల పిల్లల్లో పోషకాహార లోపం తగ్గి, శారీరక ఎదుగుదల, చదువుపై ఏకాగ్రత, పాఠశాల హాజరు మెరుగుపడటంతో పాటు వారు మరింత చురుకుగా ఎదుగుతారని వివరించారు.

జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం రెండుసార్లు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ ఏడాది తొలి విడతను జనవరి 20న, రెండో విడతను జూలై 13న విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు.

తల్లిదండ్రులు, సంరక్షకులు ప్రతి అర్హత కలిగిన బిడ్డకు అల్బెండజోల్ మాత్ర అందేలా సహకరించాలని ఆమె కోరారు. అల్బెండజోల్ మాత్రలు పూర్తిగా సురక్షితమైనవి, ప్రభావవంతమైనవని, కొందరు పిల్లల్లో స్వల్ప కడుపు నొప్పి వంటి తాత్కాలిక దుష్ప్రభావాలు కనిపించినా అవి హానికరమైనవి కావని స్పష్టం చేశారు.

"ఆరోగ్యకరమైన బిడ్డ -- బలమైన దేశం -- ఉజ్వల భవిష్యత్తు" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆరోగ్యకరమైన, పురుగుల రహిత సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని వైద్యాధికారులు పేర్కొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ అనేది ఒక యుద్ధం లాంటింది, అందరూ సైనికుల్లా పని చేయాలి

**-తెలంగాణ సాంస్కృతిక కార్పొరేషన్ చైర్మన్ వెన్నెల గద్దర్**

సర్ ప్రక్రియ వేగవంతం కోసం బిఎల్ఏ లకు, నాయకులకు దిశా నిర్దేశం చేసిన జగ్గారెడ్డి, నిర్మల





**సంగారెడ్డి ప్రజా జ్యోతి:** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అనేది ఒక యుద్ధం లాంటిదని, దీన్ని ఎదుర్కునేందుకు ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుని లాగా పోరాడాలని తెలంగాణ సాంస్కృతిక శాఖ కార్పొరేషన్ చైర్ పర్సన్ వెన్నెల గద్దర్ అన్నారు. సోమవారం సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ , ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమగ్ర సవరణ పై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. బిఎల్వో లు మీ దగ్గరకు రాకున్నా మీరే వెళ్లాలని బిఎల్ఏ లు, నాయకులకు సూచించారు. ఓట్ నమోదు కాకపోతే వ్యక్తిగతంగా ఓటర్ కే నష్టం కాబట్టి ఓటర్ లు కూడా తమ ఓటహక్కును నమోదు చేసుకోవాలనే ఆతృత, ఆసక్తి ఉండాలన్నారు. డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ రానున్న ఐదురోజుల్లోనే సర్ ప్రక్రియ పూర్తి అయ్యేలా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ పని మనది, మన సంగారెడ్డి కోసం పని చేస్తున్నామనే విషయాన్ని దృష్టి లో పెట్టుకుని పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సంగారెడ్డి, సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ లు కూన వనితా సంతోష్, అంజమ్మ సత్యనారాయణ, నాయకులు కూన సంతోష్, షఫీ హఫీజ్, కిరణ్ గౌడ్, రఘు గౌడ్, జార్జ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## రైలు పట్టాలపై గుర్తుతెలియని మృతదేహం లభ్యం..

**జమ్మికుంట,** సోమవారం తేదీ 13-07 ఉదయం ఒక గుర్తు తెలియని వృద్ధుడు వయసు సుమారు 60-65 సంవత్సరాలు. బిసుగిరిషరీఫ్- జమ్మికుంట రైల్వే స్టేషన్ల మధ్య దిగువ లైన్లో వెళ్లే ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్ ప్రెస్ క్రింద పడి ఆత్మ హత్య చేసుకున్నట్లు అనుమానం వ్యక్తం అవుతుంది. మృతుడు లేత పింక్ కలర్ టీ షర్ట్, నలుపు రంగు నెక్కర్ దానిపై తెలుపు గీతల డిజైన్ గలది ధరించి ఉన్నాడు మృతుని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు గాని వస్తువులు గాని లేవని మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ లో భద్రపర్చినట్లు .ఈ కేసును రామగుండం ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జీ తిరుపతి, విచారణ చేస్తున్నట్టు తెలిపారు.

## 61 కోట్లు దాటిన డిజిటల్ పేమెంట్స్

**హైదరాబాద్ :** స్మార్ట్‌ఫోన్లలో ఉండే బయోమెట్రిక్ అథెంటికేషన్ (ఆన్-డివైస్) ఆధారంగా జరిగిన యూపీఐ పేమెంట్లు 2026 జూన్ నెలలో 61.1 కోట్లు దాటాయి. ఈ మొత్తం లావాదేవీల విలువ రూ. 25,416 కోట్లుగా నమోదైంది. రోజువారీ అవసరాల కోసం ప్రజలు ఈ విధానాన్ని ఎంతగానో ఆదరిస్తున్నారని ఈ గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఫీచర్ ద్వారా వినియోగదారులు తమ స్మార్ట్‌ఫోన్‌లోని ఫింగర్‌ప్రింట్ లేదా ఫేషియల్ రికగ్నిషన్ ఉపయోగించి జఖఎ పేమెంట్లను సులభంగా పూర్తి చేయవచ్చు.యూపీఐ వినియోగదారులు తమ రోజువారీ చెల్లింపుల కోసం బయోమెట్రిక్ ఆధారిత అథెంటికేషన్ ఎక్కువగా ఎంచుకుంటున్నారు. ఇది డిజిటల్ చెల్లింపుల రంగంలో మరింత వేగవంతమైన, సరళమైన మరియు సులువైన పద్ధతి వైపు మారుతున్న కాలానికి సంకేతంగా నిలుస్తోంది. ఈ ఫీచర్ వ్యక్తుల మధ్య జరిగే చెల్లింపులకు , అలాగే వ్యాపారులకు చేసే చెల్లింపులకు కూడా సపోర్ట్ చేస్తుంది. దీనివల్ల నిత్యం చేసే చెల్లింపులు మరింత వేగంగా, సులువుగా పూర్తవుతున్నాయి.ఈ బయోమెట్రిక్ అథెంటికేషన్ సదుపాయం రూపే క్రెడిట్ కార్డ్ ఆన్ యూపీఐ లావాదేవీలకు కూడా అందుబాటులో ఉంది. దీనివల్ల యూపీఐ పిన్ అవసరం లేకుండానే క్రెడిట్ కార్డ్ ద్వారా పేమెంట్లు చేయవచ్చు. సాధారణంగా సేవింగ్స్ ఖాతా నుండి యూపీఐ పేమెంట్ చేసేటప్పుడు ఉండే అదే వేగం, సౌకర్యాన్ని ఇది క్రెడిట్ కార్డ్ లావాదేవీలకు కూడా అందిస్తుంది."బయోమెట్రిక్ విధానానికి పెరుగుతున్న ఆదరణను చూస్తుంటే, యూపీఐ వినియోగదారులు సులభమైన, వేగవంతమైన పేమెంట్ అనుభవాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని అర్థమవుతోంది. జూన్ నెలలోనే రికార్డు స్థాయిలో 60 కోట్లకు పైగా లావాదేవీలు నమోదు కావడం విశేషం. రూపే క్రెడిట్ కార్డ్ ఆన్ యూపీఐతో సహా అన్ని రకాల చెల్లింపుల్లోనూ ఈ విధానానికి మంచి స్పందన వస్తోంది. ఇప్పటికే పలు బ్యాంకులు, యూపీఐ యాప్‌లు తమ కస్టమర్లకు బయోమెట్రిక్ సదుపాయాన్ని అందిస్తున్నాయి. రాబోయే రోజుల్లో సురక్షితమైన,

## ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా "ట్రినిటీ ఐడియా పిచ్ అరేనా"

**పెద్దపల్లి :** పట్టణంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో "ట్రినిటీ ఐడియా పిచ్ అరేనా" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టాన్లీ, పల్లవి, మల్లారెడ్డి యూనివర్సిటీ, జ్యోతిష్మతి, ఐఐటిసి తదితర ప్రముఖ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని సుమారు 100 వినూత్న ప్రాజెక్ట్ ప్రతిపాదనలు సమర్పించా రు. సమాజానికి ఉపయోగప డే నూతన ఆవిష్కరణలు, సాంకేతిక పరిష్కారాలను విద్యార్థులు ప్రదర్శించగా, నిపుణులైన జడ్జీలు పారదర్శకంగా వాటిని పరిశీలించి మూల్యాంకనం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మూడు బృందాల కు నగదు బహుమతులు, మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. అ లాగే మెరిట్ జాబితాలో ఎంపికైన వినూత్న ఆలోచనలను భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎం ఎస్ ఎంఈ ఐడియా హాకతోన్ 6.0కు సిఫారసు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డా. అశోక్ కుమార్ వూట్ల మాట్లాడుతూ, తమ కళాశాల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ దాసరి మమతారెడ్డి ఆధ్వర్యంలో ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలకు ఇటీవలే భారత ప్రభుత్వ ఎం ఎస్ ఎంఈ శాఖ ద్వారా ఇంక్యుబేషన్ సెంటర్ మంజూరైందన్నారు. విద్యార్థు ల్లో ఆవిష్కరణలు, స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించేందు కు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఆవిష్కరణలకు ట్రినిటీ ఇంక్యుబేషన్ సెంటర్ ద్వారా భారత ప్రభుత్వ సహకారంతో రూ.15 లక్షల వరకు గ్రాంట్ పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. మణి గణేష్, ఆర్ అండ్ డి కోఆర్డినేటర్ శ్రీ అశోక్ ప్రభాకర్, జడ్జిలుగా డా. కౌండిన్య, డా. సమ్మయ్య , డాక్టర్ రామ్మోహన్, విద్యాసాగర్ సుప్రియ, భాష, మరియు విభాగ అధిపతులు పాల్గొని విద్యార్థులకు విలువై న సూచనలు అందించారు.